**కథానిక**

మల్లాది
వెంకట కృష్ణమూర్తి

# పోస్టు చేయని కథ

"సారీ సార్. మిమ్మల్ని పొద్దున్నే డిస్టర్బ్ చేసినట్లున్నాను" అన్నాడు సిద్ధార్థ పొద్దునే వచ్చి.

"ఫర్వాలేదు. రండి" అన్నాను.

ఆ రోజు ఆదివారం. అంతకు నాలుగు రోజుల ముందు పరిచయం అయాడు సిద్ధార్థ నాకు, మా స్నేహితుడింట్లో. మా స్నేహితుడి ప్రక్క ఇల్లే అతనిది. నేను కథలు వ్రాస్తూంటానని సిద్ధార్థకి మాటల్లో ఒకసారెప్పుడో మా స్నేహితుడి భార్య చెప్పిందిట. ఈసారెప్పుడయినా వస్తే పరిచయం చేయండి అని అడిగాడట. ఫలితంగా నేను వాళ్ళింటికి వెళ్ళినప్పుడు పిలిపించి పరిచయం చేశారు.

సాహిత్యం మీద కాసేపు సంభాషణ సాగాక, సిద్ధార్థలో రచయిత అయేందుకు కావలసిన బీజం, నైజం వున్నాయనిపించింది నాకు. ఆ సంగతే అన్నాను అతనితో.

"నాకు వ్రాయాలని వుత్సాహం వుందండీ. నాలుగయిదు ప్రచురింపబడ్డాయి కూడా. వ్రాసి పోస్టు చేయకుండావున్న కథలు రెండు, మూడు వున్నాయి. మీరేమనుకోకపోతే, వాటి నొకసారి చదివి, మీ అభిప్రాయం తెలియచేయాలి" అన్నాడు సిద్ధార్థ కొద్దిగా అర్థింపుగా.

"దాందేముంది. ఓసారి ఇవ్వండి చదివి చెప్తాను" అన్నాను మొహమాటానికి. నిజానికి నాకు ఇతర రచయితల వ్రాతప్రతులు చదవటం కానీ, నా వ్రాతప్రతులు ప్రచురణకి ముందు ఇతరులు చదవటం అంటే కానీ అయిష్టం. నా కథని మొదటిసారి సంపాదకుడే చదవాలి అనే దృక్పథం నాది.

నా గది చిరునామా, చేరుకోవడానికి గుర్తులు అడిగి తెలుసుకున్నాడు సిద్ధార్థ. ఆదివారం వుదయం వస్తానని కూడా చెప్పాడు.

## ఒరియా కవితా ఖండాలు

జగన్నాథ్ ప్రసాద్ దాస్

రోడ్డు మధ్య పడి వుంది ఎవరిదో శవం
అవతల పక్క గుంపుగా జనం

పట్టనట్టుగా పోతున్నారు కొంతమంది
ఒకడికి చూడ్డమే దుర్భరంగా వుంది
కొంతమంది ఆగి నిలిచారు
కొందరు గమ్మున ఊరుకున్నారు
ఒకడైతే కళ్లే మూసేసుకున్నాడు

దూరాన దేవాలయం
దాని తల పగిలింది
అయినా కార్తిక, మార్గశిరాలలో పూజలు
—మధ్యలో ఎడం పది నెలలు

కాళీ గదిలో కాలాన్ని
ఖైదు చెయ్యడ మెలా?

నా పడక గవాక్ష లక్క యిల్లు,
లెక్కలేనన్ని కోర్కెల నిప్పు రవ్వలు

ఆకాశపు శయ్యపైని చంద్రుడు పవ్వళించగ
ఆ నిప్పు సెగ కాక నా గది నిండుగ

ఉక్కు చెట్ల మీద
నియాన్ దీపాల పూలు;
మన మనోవాహనాలు
ఆడాయి దాగుడు మూతలు;
సముద్రపు రంగు నేలలు రోడ్లు
అంతులేని అలలు దీపపు స్తంభాలు

బాటిల్‌లో పాలు గిన్నెలో పోసి, స్టవ్ వెలిగించి, గిన్నెని స్టవ్‌మీద పడేసి, అతనికో పుస్తకం కాలక్షేపానికి ఇచ్చి, బాత్‌రూంలోకి వెళ్ళాను.

అరగంట తర్వాత కాఫీ తాగాక, సిద్ధార్థ తనతో తెచ్చిన కవరులోంచి ఒక వ్రాతప్రతిని బయటికి తీసాడు.

సిద్ధార్థ ఆ కథని చదవటం మొదలెట్టారు. ఆ కథ మనుషులకి అతీతమయిన 'సిక్స్త్ సెన్స్, ప్రీమోనిషన్' మీద అల్లబడింది. పది నిముషాలలో ఆ కథని పూర్తిగా చది వేసాను. వ్రాసే కొత్తల్లో వచ్చే పొరపాట్లు తప్ప ఆ కథ బాగానే వచ్చింది అన్ని విధాలా.

"చాలా బావుంది" అన్నాను నవ్వి, సిద్ధార్థ మొహం తృప్తితో వెలిగిపోయింది కొన్ని క్షణాలు.

"దేనికి పంపమంటారు?" అడిగాడు.

చెప్పాను.

"దానికే పంపుదా మనుకుంటున్నాను, పోటీకి" అన్నాడు.

మరో అరగంట తర్వాత నా సూచనల మేరకు మార్పులుచేసి, 'థాంక్స్' చెప్పి వెళ్ళి పోయాడు.

సిద్ధార్థ వెళ్ళిపోయిన అరగంట దాకా అలాగే ఆలోచిస్తూ కూర్చుండి పోయాను. డ్రాయరు తెరచి, నేను అంత క్రితం రాత్రి వ్రాసిన కథని తీసి సాంతం చదివాను. చిన్నగా నిట్టూర్చాను.

యాదృచ్ఛికం: కాకతాళీయం!!

సరిగ్గా సిద్ధార్థ నాకు వినిపించినలాంటి కథే నేను వ్రాశాను. అదే కథ సిద్ధార్థ నా కన్నా ముందే వ్రాశాడు. అదే ఇతివృత్తం మీద ఇద్దరం దాదాపు ఒకే మూసలోవున్న కథని అల్లాం ఒకరికి తెలియకుండా ఒకరం!

ఆ కథ వ్రాత ప్రతిని, దాని కార్బన్ కాపీసీ చింపేస్తుంటే, నాకు ఎందుకో గుండెలో దేవిన ట్లయింది. అలాజరగడం మొదటిసారేనేమో. ఆ కథని నాకు ఆ ప్లాట్ తట్టినప్పుడే వ్రాసి వుండాల్సింది నేను, ఆలస్యం చేయకుండా.

సిద్ధార్థ కొత్తగా వృద్ధిలోకి వస్తున్న రచయిత. క్రొత్తల్లో ఎన్ని కథలు వ్రాస్తే అంత మంచిది, అతనికి. నా కథ చదివి వినిపించి, 'మరి దీన్ని పంపొద్దు' అనటం భావ్యం కాదు, నిరాశగా వెళ్ళిపోయేవాడు, నా ముందే ఆ కథని చింపేసి.

సిద్ధార్థకి, ఆ కథకి సెకండ్ ప్రయిజ్ వచ్చిందని తెలిసిన రోజు నేను సమానంగా ఆనందించాను, బాధ పడ్డాను.

## *1976* లో మా కార్యకలాపాలు

**మే-1** ప్రథమ మహాసభ

**జూన్-27** 'సాహిత్యంలో కాల్పనికత, మంచి కథ ఎలా వుండాలి?' (గోష్ఠి)

**జులై-11** 'అభ్యుదయ' (బులిటిన్) ప్రచురణకు నిర్ణయం.

**జులై-25** 'కాశీపట్నం రామారావు కథలు' (గోష్ఠి)

**ఆగస్టు-29** 'ఆత్మహననం త్యాగమా ?' (గోష్ఠి)

**సెప్టెంబరు-26** 'నేటి కథా సాహిత్యంలో తిరోగమన ధోరణులు' (గోష్ఠి)

హైదరాబాద్‌లోని కేంద్ర విశ్వవిద్యాలయానికి 'వీరేశలింగం విశ్వ విద్యాలయ' మని నామకరణం జరగాలని తీర్మానం.

**అక్టోబరు-31** 'స్వీయ కవితా పఠనం'

**నవంబరు-6** 'అభ్యుదయ'ను మాస పత్రికగా ప్రకటించాలని తీర్మానం.

**నవంబరు-28** 'ముళ్ళపొదలు' (చర్చ)

**డిసెంబరు-26** 'రచయిత, సామాజిక స్పృహ' (చర్చ)

సమావేశాలలో పాల్గొన్న ప్రముఖులు: శ్రీయుతులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, రాంభట్ల కృష్ణమూర్తి, గజ్జల మల్లారెడ్డి, రాచమల్లు రామచంద్రారెడ్డి, బొల్లిముంత శివరామకృష్ణ, కాశీపట్నం రామారావు, పోలూరి ఆంజనేయప్రసాద్, పాలగుమ్మి పద్మరాజు, డి. వి. నరసరాజు మొదలైనవారు.